మా కలం.. మీ గళం..


# మన గళం

RNI : APTEL/ 2017/74310

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  ఎడిటర్ : నంద కిషోర్  సంపుటి : 08  సంచిక : 139  ఆదివారం 09 - 11 - 2025  పేజీలు: 8  వెల: 4

భక్త కనకదాస 538వ జయంతి వేడుకలు



2 లో..

# ఎర్రచందనం సంరక్షణలో పారదర్శక వ్యవస్థ కలపాలి

- మంగళంలోని గోడౌన్లను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

మన గళం, తిరుపతి : తిరుపతి జిల్లా మంగళంలో అటవీశాఖ ఆధీనంలోని ఎర్రచందనం గోడౌన్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ -పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శిం చారు. మొత్తం ఎనిమిది గోడౌన్లలోని స్టాక్‌పై సవివరంగా ఆరా తీసి, రికార్డులను పరిశీలించారు. పరిశీలన సందర్భంగా ఎర్రచందనం లాట్లను ఎ, బి, సి, నాన్-గ్రేడ్‌లవారీగా ఎంత స్టాక్ ఉందో సంబంధిత అధికారుల నుంచి సమగ్ర సమాచారం తీసుకున్నారు. ప్రతి గోడౌన్‌లో నమోదైన ఎంట్రీలు, నిల్వ వివరాలు, భద్రతా వ్యవస్థలను పరిశీలిస్తూ, రికార్డుల్లో ఏ చిన్న లోపం ఉన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణా, స్టాక్ మిస్సింగ్ అంశాలపై గతంలో వచ్చిన ఆరోపణలను ప్రస్తావించిన పవన్ కల్యాణ్, ఇకపై పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ఆధునిక సాంకేతికతతో పర్యవేక్షణను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. పట్టుబడిన దుంగ అడుగుపె ట్టిన క్షణం నుంచి వేలం వేయబడే వరకు ప్రతి దుంగపై బార్‌కోడ్, జియోట్యాగింగ్, లైవ్ ట్రాకింగ్ వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. “ఒక్క ఎర్రచందనం దుంగ కూడా వ్యవస్థలో మిస్ కాకుండా చూడాలి. స్టాక్ వివరాలు రియల్‌టైమ్‌లో మానిటర్ అయ్యే విధంగా టెక్నాలజీ వాడాలి. అక్రమ రవాణా, దోపిడీ, కల్తీ-ఇలాంటి సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టాలి” అని అధికారులను ఆదేశించారు. ఎర్రచందనం సంరక్షణలో భద్రతా ప్రమాణాలను మరింత కఠినతరం చేస్తామని, అవసరమైతే అదనపు సిబ్బంది, సీసీటీవీ నిఘా, సాంకేతిక మద్దతు అందిస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లాలోని ఇతర ఎర్రచందనం నిల్వ కేంద్రాలపై కూడా సమగ్ర సమీక్ష చేపడతామని స్పష్టం చేశారు.





## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



మన గళం, న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సిద్ధమైంది. వచ్చే డిసెంబర్ 1 నుంచి 19 వరకు ఈ సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం అధికారికంగా ప్రకటిం చారు. శీతాకాల సమావేశాల తేదీలకు సంబంధించి ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు రిజిజు తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల అత్యవసర పరిస్థితులకు లోబడే ఈ సమావేశాలు నిర్వహిం చనున్నట్లు సోషల్ మీడియా వేదికలో ఆయన వెల్లడించారు. ఈ శీతాకాల సమావేశాల్లో ముఖ్యంగా ఆర్థిక పరిస్థితులు, జాతీయ భద్రత, రైతు సమస్యలు, బిల్లుల ప్రవేశపెట్టడం-ఆమోదం, ప్రభుత్వ విధాన చర్చలు వంటి అనేక కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. పార్లమెంటు ఈ సెషన్‌లో పలు సంస్కరణ బిల్లులు, ప్రజావసర విధానాలు, అంతర్జాతీయ ఒప్పందాల ఆమోదం వంటి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి.

# మోసం... జగన్ నైజం

- ఓర్వలేకనే కూటమి ప్రభుత్వంపై నిందలు
- మహిళల వన్డే ప్రపంచ కప్ పైనల్ మ్యాచ్ ను తిలకించడమూ తప్పేనే
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మ న్ సోమిశెట్టి



మనగళం, కర్నూలు సిటీ : మోసాలు, అబద్ధాలు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నైజమని, కూటమి ప్రభుత్వ పాలనకు వస్తున్న ప్రజల మద్దతును ఓర్వలేక నిందలు మోపుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మ న్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. మహిళల వన్డే ప్రపంచ కప్ పైనల్ మ్యాచ్ ను మంత్రి లోకేష్ తిలకించడాన్ని మాజీ సీఎం జగన్ రెడ్డి తప్పుపట్టారంటే.... ఆయన మానసిక పరిస్థితి అర్థమవు తోందని ఎద్దేవా చేశారు. శనివారం సోమిశెట్టి విలేకరులతో మాట్లాడా రు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరి గిందని, దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.4 వేల పెన్షన్, చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు పథకాలను అమలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఇది చూసి ఓర్వలేక 16 నెలలు జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్థుడు జగన్ రెడ్డి, వైసీపీ నాయ కులు కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత తీసుకురావడానికి 2 లో..


## ప్రభుత్వ పాఠశాలల్లో మార్పుకు నిదర్శనం



- పిడుగురాళ్ల గురువు ఫిరోజ్ భాషా సేవలను ప్రశంసించిన మంత్రి నారా లోకేష్

మన గళం, పిడుగురాళ్ల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మార్చే దిశగా కృషి చేస్తున్న ఉపాధ్యా యులను ప్రోత్సహిస్తూ, ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ మంత్రులు నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు మైనర్ పాఠశాలలో 2 లో..

## జమ్ము, కశ్మీర్ జైళ్లలో సోదాలు



మనగళం, శ్రీనగర్ : జమ్ము, కశ్మీర్‌లోని పలు జైళ్లలో ఉగ్రవాద కార్యకలాపాలు జరుగుతున్నాయన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు, భద్రతా బలగాలు శనివారం ఉదయం భారీ సోదాలు నిర్వహించాయి. ఉగ్రవాద నెట్‌వర్క్‌లు జైళ్ల ద్వారా సమాచార మార్పిడి, ప్రణాళికలు 2 లో..

# కర్నూలు ప్రగతి రథ సారథి.. శ్రీహర్ష

- ☐ శ్రీహర్ష రాకతో సర్వత్రా.. హర్షమే
- ☐ స్థానికుల శ్రేయస్సే లక్ష్యం, వారి సంక్షేమమే ధ్యేయం
- ☐ నచ్చింది చేయడమే తన బలం,చేసేది ముందస్తుగా చెప్పడమే తన బలహీనత
- ☐ డ్రగ్స్ రహిత సమాజం సిద్ధించే దిశగా యువత సాగాలని సూచిస్తున్న మార్గదర్శి
- ☐ ప్రజా సేవకు ఎమ్మెల్యే కావాలని తపిస్తోన్న సత్యవాది

8 లో..






## టెక్ స్పార్క్ సమ్మిట్‌లో పాల్గొన్న రామ్‌మోహన్ నాయుడు

మన గళం, బెంగళూరు : బెంగళూరులో జరిగిన టెక్ స్పార్క్ సమ్మిట్‌లో కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడు పాల్గొన్నారు. దేశ ఆవిష్కరణ మార్గదర్శకులు అయిన యువ పారిశ్రా మికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థా పకులు, ముఖ్యంగా 2 లో..

## మధ్యప్రదేశ్‌లో మిడ్‌డే మీల్‌పై రాహుల్ గాంధీ ఆవేదన





- పిల్లల గౌరవం కూడా కాపాడలేని ప్రభుత్వం

మన గళం, న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లో చిన్నారులకు మిడ్‌డే మీల్‌ను పత్రిక కాగితాలపై వడ్డిస్తున్న ఘటనపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర 2 లో..

## సీఎం రేవంత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



2 లో..

## జమ్ము, కశ్మీర్ జైళ్లలో సోదాలు



సిద్ధం చేస్తున్నాయన్న అనుమానాలతో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. శ్రీనగర్ సెంట్రల్ జైలు, కుప్వారా జిల్లా జైలు సహా అనేక జైళ్లలో జమ్ము పోలీసులు, పారామిలిటరీ బలగాలు, ఇంటెలిజెన్స్ విభాగం సంయుక్తంగా ఆకస్మిక సోదాలు నిర్వహించాయి. ఖైదీల బ్యారక్‌లు, సందర్శకుల రిజిస్టర్‌లు, మొబైల్ పరికరాలు, కమ్యూనికేషన్ సంబంధిత వస్తువులు, రికార్డులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. జైలు భద్రతా వ్యవస్థలో ఏమైనా లోపాలున్నాయా అని కూడా సమగ్రంగా పరిశీలించినట్లు సమాచారం.

ఇదే సమయంలో పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి పనిచేస్తున్న ఉగ్ర గ్రూపులతో సంబంధాలున్నాయన్న అనుమానాలపై కుల్గాం జిల్లాలో పలువురి నివాసాలపై కూడా దాడులు చేపట్టారు. మొత్తం దాదాపు 59 ప్రదేశాల్లో ఈ శోధన చర్యలు జరిగాయి. కంప్యూటర్లు, డిజిటల్ పరికరాలు, పత్రాలు, ఫోన్ కాల్ డేటా వంటివి అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. ఈ సోదాలతో ఉగ్ర నెట్‌వర్క్‌ల సమాచార మార్గాలు, జైలు అంతర్గతంగా జరుగుతున్న అనధికారిక కార్యకలాపాలను అడ్డుకునే దిశగా ప్రభుత్వం చురుకైన చర్యలు తీసుకుంటోందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## మధ్యప్రదేశ్‌లో మిడ్‌డే మీల్‌పై రాహుల్ గాంధీ ఆవేదన

ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మధ్యప్రదేశ్ పర్యటనకు బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై స్పందించిన రాహుల్ గాంధీ, పిల్లల గౌరవం, ఆరోగ్యం కూడా రక్షించలేని ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. దేశ భవిష్యత్తు ఈ పిల్లల చేతుల్లో ఉంది. కానీ వారికి సరిగ్గా భోజనం పెట్టే థాలీ కూడా అందించడం లేదు. ఇది హృదయ విదారకం అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 20 ఏళ్లకు పైగా %దీజ్రీ% పాలన కొనసాగుతున్నప్పటికీ, అభివృద్ధి పేరుతో మోసం మాత్రమే జరిగిందని ఆయన విమర్శించారు. పిల్లల హక్కులను కూడా కాపాడలేని ప్రభుత్వానికి నైతికత లేదని తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా సీఎం, ప్రధానికి సిగ్గు రావాలి. దేశ భవిష్యత్తును ఇలా దారుణ స్థితిలో పెంచుతున్నారు అని రాహుల్ గాంధీ ట్వీట్‌లో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనపై ప్రతిపక్షం విమర్శలు గుప్పిస్తుండగా, ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి.

## సీఎం రేవంత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



మన గళం, న్యూఢిల్లీ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్ (పూర్వపు ట్విట్టర్) ద్వారా జన్మదిన శుభాకాంక్షలు పంపిన మోదీ, రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా సుఖంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ, మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మోసం... జగన్ నైజం

ఎన్నెన్నో కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి మంచి చేయడానికంటే అబద్ధాల ప్రచారమే ముఖ్య మని భావించే జగన్ రెడ్డికి.... సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గురించే మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రజలకు చేసిన మోసాలు, తప్పిన మాటలు, వాగ్దానాలన్నింటినీ మర్చిపోయి... నీతిమంతుడిగా నటించడం జగన్ స్వభావమని ఎద్దేవా చేశారు. మొంథా తుపాను ప్రభావం రాష్ట్రంపై అధికంగా ఉన్న సమయంలో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆర్టీజీ సెంటర్ లోనే ఉంటూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఎప్ప టికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రాణ నష్టం కలుగకుండా చర్యలు తీసుకున్నారని, ఆస్తి నష్టం బాగా తగ్గించడంలోనూ సఫలమయ్యా రన్నారు. తుపానుపై ప్రభుత్వ సన్నద్ధత ఎలా ఉందనే అంశంపై సేకరించిన ప్రజాభిప్రాయంలో 83 శాతం సంతృప్తి వ్యక్తం చేయడాన్ని ఈ సంధర్బంగా సోమిశెట్టి గుర్తు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మార్పుకు నిదర్శనం

సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న షేక్ ఫిరోజ్ భాషా సేవలను ఆయన సోషల్ మీడియా వేదికగా అభినందించారు. ఉదయం ముందుగానే పాఠశాలకు చేరుకుని, సాయంత్రం అదనపు సమయం కేటాయిస్తూ విద్యార్థులకు బోధన చేస్తున్న ఫిరోజ్ భాషా నిబద్ధత ప్రశంసనీయమని లోకేష్ పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లీష్ హ్యాండ్రైటింగ్‌ను డిజిటల్ ప్రింటింగ్‌లా అందంగా రాయడం నేర్పిస్తూ పిల్లల్లో శ్రద్ధ, క్రమశిక్షణ, అందమైన రచన అలవాటు పెంచుతున్న గురువు ఆదర్శమని అభినందించారు. విద్యార్థుల్లో ఉన్న భయాలను పోగొట్టి, ఆటపాటలతో విద్యానుభవం సరదాగా, సృజనాత్మకంగా ఉండేలా చేస్తున్న ఫిరోజ్ భాషా విధానం అనుసరణీయమని లోకేష్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పాఠశాలలో 200 మంది విద్యార్థులు చదువుకుంటుండటం ఆనందకరమని తెలిపారు. “ఇదే మార్పు ప్రభుత్వ పాఠశాలల్లో నేను చూడాలనుకుంటున్నాను. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో మీలాంటి ఉపాధ్యాయుల పాత్ర అమూల్యం” అని లోకేష్ అన్నారు. ఫిరోజ్ భాషాకు తోడుగా పనిచేస్తున్న సహ ఉపాధ్యాయులు, సిబ్బందికి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## టెక్ స్పార్క్ సమ్మిట్‌లో పాల్గొన్న రామ్‌మోహన్ నాయుడు

విమానయాన మరియు డ్రోన్ టెక్నాలజీ రంగాల్లో పనిచేస్తున్న ఇన్నోవేటర్లతో ఆయన ఆత్మీయంగా మంతనాలు జరిపారు. సమ్మిట్‌లో యువత చూపించిన ఉత్సాహం, సృజనాత్మకత, సాంకేతికాభివృద్ధిపై అంకితభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందని రామ్‌మోహన్ నాయుడు పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఈ నూతన ఆలోచనలు కీలక పాత్ర పోషించనున్నాయని అభిప్రాయపడ్డారు. చర్చలలో యువ ఇన్నోవేటర్లు చెప్పిన సూచనలు, కొత్త దృక్కోణాలు, విశ్లేషణలు అమూల్యమని ఆయన పేర్కొన్నారు. అవి దేశ టెక్నాలజీ పాలసీ రూపకల్పనలో చాలా ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. “భవిష్యత్‌లో ఈ విలువైన ఆలోచనలను విధానాల్లో ప్రతిఫలింపజేసే దిశగా కృషి చేస్తాం. భారత ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేసి, వెలుగులోకి వస్తున్న కొత్త సాంకేతిక రంగాలకు బలమైన మద్దతు అందించేలా అడుగులు వేస్తాము” అని రామ్‌మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## భక్త కనకదాస 538వ జయంతి వేడుకలు

మన గళం, అనంతపురం : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త మరియు కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాలు శనివారం జరిపారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ప్రజలతో కలిసి జయంతి కార్యక్రమాలకు శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని హిందూపురం రోడ్%-%బైపాస్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. అనంతరం బైపాస్ సర్కిల్‌ను అధికారికంగా “శ్రీ భక్త కనకదాస సర్కిల్” గా నామకరణం చేశారు. కనకదాస తత్వాలు సామాజిక సమానత్వం, భక్తి, మానవతా విలువలను ప్రతిబింబిస్తాయని లోకేష్ పేర్కొన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భారీగా ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్. సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం,



దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు హాజరయ్యారు. జయంతి సందర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గానాలు, కనకదాస జీవన స్ఫూర్తిని తెలియజేసే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రజల ఆశీస్సులు, కనకదాస చూపిన మార్గదర్శకం తెలుగు రాష్ట్రాల యువతకు ప్రేరణగా నిలుస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అక్రమ కేసులు పెడుతున్న వారిని వదిలిపెట్టను

మన గళం, అమరావతి : వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని... చిలకలూరిపేట టీడీపీ నేతలు, స్థానిక పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు కట్టుకథలు అల్లి, తన సిబ్బందిపై అక్రమంగా చీటింగ్ కేసు నమోదు చేశారని ఆమె ఆరోపించారు. ఈ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. శ్రీ గణేశ్ చౌదరి అనే వ్యక్తి తమ అనుచరుడంటూ పోలీసులు కేసు నమోదు చేశారని, కానీ అతను టీడీపీ మద్దతుదారుడని రజని స్పష్టం చేశారు. దర్శి టీడీపీ అభ్యర్థి తరఫున శ్రీ గణేశ్ ప్రచారం చేస్తున్న ఫోటోలను ఆమె మీడియాకు చూపించారు. అంతేకాకుండా, 10 సంవత్సరాల క్రితం పత్తిపాటి పుల్లారావు అనుచరుడినని చెప్పి శ్రీ గణేశ్ ఉద్యోగాల పేరుతో మోసం చేశాడని బాధితులు లోకేశ్ కు ఇచ్చిన ఫిర్యాదు పత్రాలను కూడా ఆమె ప్రస్తావించారు. ఈ పత్రాల్లో ఎక్కడా తమ పేరు లేకపోయినా, ఇప్పుడు కావాలనే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ఈ కేసులో పోలీసుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఓ డీఎస్పీ పచ్చ చొక్కా వేసుకుని పనిచేస్తున్నారని, కనీస విచారణ లేకుండానే తమపై కేసులు బనాయించారని మండిపడ్డారు. నియోజకవర్గంలో రేషన్, గ్రావెల్ మాఫియా, పేకాట వంటి అక్రమాలను వదిలేసి, కేవలం వైసీపీ శ్రేణులనే లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. ఈ అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తానని రజని హెచ్చరించారు. సంబంధిత డీఎస్పీపై పరువు నష్టం దావా వేస్తానని, మానవ హక్కుల కమిషన్‌ను, జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. తప్పుడు కేసులు పెడుతున్న అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారి చర్యలన్నీ రికార్డ్ అవుతున్నాయని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, ఇప్పటికే తనపై 7 కేసులు ఉన్నా ధైర్యంగా నిలబడ్డానని



గుర్తుచేశారు. జగన్ ఆశీస్సులతో చిలకలూరిపేట నుంచే మళ్లీ పోటీ చేసి గెలుస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మహిళా రాజకీయ నాయకురాలిగా తన ఎదుగుదలను ఓర్వలేకే ఈ దాడులు చేస్తున్నారని విడదల రజని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... హైదరాబాద్ సీపీ కీలక ఆదేశాలు

మన గళం, హైదరాబాద్ : జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.



## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలాలు, డివిజన్ కేంద్రంలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చన్నారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా.... మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లోనూ వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

## సుబ్రహ్మణ్యం స్వామిని దర్శించుకున్న ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరులో వెలసిన సుబ్రహ్మణ్యం స్వామి ఆలయాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దర్శించుకున్నారు. కళ్యాణదుర్గంలో జరిగిన భక్త కనకదాసు నూతన విగ్రహఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఎంపీ తిరుగు ప్రయాణంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం చేరుకున్న ఎంపీకి ఈ.ఓ బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుని ప్రత్యక పూజలు చేసిన ఆయన అనంతరం ఆలయంలోని మంజునాథ స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కి అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మనుషులంతా ఒక్కటేనని చాటిన భక్త కనకదాసు





**- జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్**

మనగళం, కర్నూలు సిటీ : కులాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒకటే అని చాటిన మహనీయుడు భక్త కనకదాసు అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో భక్త కనకదాసు జయంతోత్సవాన్ని నిర్వహించారు. భక్త కనకదాసు చిత్రపటానికి బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ , కురువ సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు , గొర్ల సంఘం చైర్మన్ శ్రీనివాసులు, గొర్ల సొసైటీ డైరెక్టర్ మద్దిలేటి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య , కురువ సంఘం డైరెక్టర్ వెంకట రాముడు, జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రంగస్వామి , మహిళా అధ్యక్షులు లీలమ్మ తదితరులతో కలిసి జేసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భక్త కనక దాసు మంచి గాయకుడు అని 16వ శతాబ్దంలోనే భక్త కనకదాసు సమతా వాదిగా గుర్తింపబడ్డారన్నారు. ఆయన రచించిన గేయాలను అందరూ స్వాగతించారన్నారు. తన కీర్తనల ద్వారా భక్తి తత్త్వాన్ని, సామాజిక సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వ వేత్త భక్త కనకదాసు అని కొనియాడారు. కులాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే దానికి కట్టుబడి అందరి మన్ననలు పొందారన్నారు. అతనిని ఆదర్శంగా తీసుకొని అందరూ అభివృద్ధిలోకి రావాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమాజం లో ఎలా నడుచుకోవాలి, సమస్యలపట్ల ఎలా స్పందించాలి, భక్తి తత్వం తదితర అంశాలన్నీ ఆయన ద్వారా నేర్చుకోవలసిన అంశాలను జాయింట్ కలెక్టర్ వివరించారు. బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటన్నిటిని బీసీ సామాజిక వర్గాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పత్తికొండ శ్రీనివాసులు , శివ నారాయణ రవికుమార్ , ధనుంజయుడు , రామచంద్రుడు , దుర్గన్న , మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాసు జయంతి



మనగళం,కర్నూలు క్రైం : సామాజిక సంస్కర్త, కవి భక్త కనకదాసు జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీసులతో కలిసి ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ భక్త కనకదాసు తన కీర్తనల ద్వారా సమాజంలో పాతుకుపోయిన కుల వ్యవస్థను, అసమానతలను నిర్భయంగా ప్రశ్నించారని గుర్తు చేశారు. మానవత్వపు విలువలే అత్యున్నతమని చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. భక్త కనకదాసు స్ఫూర్తిని కొనసాగిస్తూ "మన పోలీసు శాఖ కూడా సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా, అట్టడుగు వర్గాలకు సత్వర న్యాయం అందించే దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ పోతల రాజు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చకచకా రహదారుల విస్తరణ పనులు

- కిడ్స్ వరల్డ్ నుండి రహదారి విస్తరణకు 25 ఆస్తిదారులు అంగీకారం
- అందరూ స్వచ్ఛందంగా నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలి
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరాభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా నోచుకోని రహదారి విస్తరణలను ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆంజనేయస్వామి ఆలయం వెనుక బైపాస్ రహదారి నిర్మాణం పూర్తయిందని, గడియారం ఆసుపత్రి, బండిమెట్ట ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ సర్కిల్ నుండి పెద్ద మార్కెట్ వరకు విస్తరణ ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. నందికొట్కూరు రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, తాజాగా మెడికల్ కాలేజీ మలుపు వద్ద విస్తరణకు మార్గం సుగమం అయిందన్నారు. స్వచ్ఛందంగా మసీదు కమిటీ వారు దుకాణాలను తొలగించుకోవడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణకు ఆస్తి కోల్పోయే బాధితులతో మంత్రి టీజీ భరత్ సమావేశం నిర్వహించగా, ఇప్పటివరకు 25 మంది పత్రాలు సమర్పించి అంగీకారం తెలపడం అభినందనీయమన్నారు. మిగిలిన ఆస్తిదారులు కూడా త్వరితగతిన పట్టణ ప్రణాళిక అధికారులకు పత్రాలు అందించి నగరాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కమిషనర్ కోరారు.

## భక్త కనకదాసుకు నిశాలులర్పించిన ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : భక్త కనక దాసు సమాజంలో సమానత్వం, భక్తి భావనలకు మార్గదర్శకులయ్యారని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. భక్త కనకదాసు జయంతి సందర్భంగా నగరంలోని బీసీ భవన్ వద్ద ఉన్న కనకదాసు విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అందరు కలసికట్టుగా పోరాడితే ఏదైనా సాధించగలరని చెబుతూ భక్త కనకదాసు తన కీర్తనల ద్వారా ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేశారన్నారు. ప్రతి ఒక్కరూ దైవ దర్శనం చేసుకోవాలనే ధ్యేయంగా ఆయన మార్గదర్శం చేశారన్నారు. భక్త కనకదాసు జయంతిని అధికారికంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో 700 కేజీల బియ్యం పట్టివేత



మనగళం శ్రీశైలం : శ్రీశైలం ఆర్టీసీ బస్టాండ్ వద్ద 700 కేజీల %ూణూ% బియ్యాన్ని పట్టుకున్నట్లు సీఐ జి.ప్రసాద రావు తెలిపారు. పల్నాడు జిల్లా వినకొండ మండలం నడిగడ్డకు చెందిన శ్రీను, దుర్గా వీరాంజనేయులు అనే ఇద్దరు శ్రీశైలంలో తక్కువ రేటుకు బియ్యం కొనుగోలు చేసి, బస్తాలలో ప్యాకింగ్ చేసి, ఆర్టీసీ బస్టాండ్ పార్కింగ్ స్థలంలో ఉంచారని పేర్కొన్నారు. ఈ విషయమై ఇరువురినీ అరెస్టు చేసి, కేసు నమోదు చేశామని సీఐ వెల్లడించారు.

## దేవదేవునికి ఉయ్యాల సేవ





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (07.11.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఎఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# వైద్య విద్యను దూరం చేయడానికి కుట్ర.

మన గళం సంజామల : కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వలన పేదలకు వైద్య విద్య దూరం చేసే కుట్ర చేస్తుందని వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం మండలాధ్యక్షుడు గౌరీ గారి నాగేశ్వర్ రెడ్డి శనివారం అన్నారు. సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న నేపథ్యంలో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీగారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యంపై కుట్ర సాధిస్తుందని అన్నారు. ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైతే ప్రభుత్వ ఆస్తులు అమ్మడంలో సఫలం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఉయ్యాలవాడ ఖాసీం బాషా, పేరం వెంకటేశ్వర్ రెడ్డి ధర్మారెడ్డి రమేష్ రెడ్డి



ఉపసర్పంచ్ హాజీపీరా, దూదేకుల కాశి, సుధాకర్ రెడ్డి దస్తగిరి కంబగిరి స్వామి పుల్లయ్య సుధాకర్ సుందరేశం దానం తదితరులు పాల్గొన్నారు.

# వనసమారాధన సంస్కృతిలో అంతర్భాగం





**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, డోన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకృతి మాతను ఆరాధిస్తూ కార్తీక వనసమారాధనను ఘనంగా జరుపుకోవడం మన సంప్రదాయ, సంస్కృతిలో అంతర్భాగమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మండల కేంద్రం డోన్ సమీపానున్న నగరవనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధనోత్సవం భక్తి శ్రద్ధల మధ్య సాంప్రదాయబద్ధంగా జరిగింది. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, డోన్ ఆర్డీఓ నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో జిల్లా కలెక్టర్, అధికారులు కలిసి నగరవనంలోని ఉసిరిక వృక్షానికి శోడోపచార పూజలు నిర్వహించారు. అనంతరం వనమహోత్సవం తరహాలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రకృతి మన జీవితానికి మూలమని... వనాలను ఆరాధించడం అంటే జీవన విలువలను కాపాడుకోవడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ పుణ్యమాసంలో కార్తీక వనసమారాధనను నగరవనంలో ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఇదే తరహాలో ప్రజలందరూ భక్తి భావంతో కార్తీక వనసమారాధనోత్సవం నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలందరూ తమ గ్రామాల్లో వనమూల్యాలను కాపాడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నాటే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వనమిత్ర, గ్రీన్ ఇండియా వంటి పర్యావరణ సంకల్పాలను ప్రతిబింబించే పాటలు, నృత్యాలు వేదికను అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన బృందాలకు కలెక్టర్, జెసిలు మెమెంటోలు అందజేశారు. అనంతరం విచ్చేసిన ఆహుతులకు ఉసిరిక వృక్ష ప్రసాద వితరణ గావించారు.




# కోడుమూరు కో లోకేటెడ్ వైద్యాధికారి శ్రీమంత్ మాదన్న ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మెడికల్ క్యాంపు



మన గళం కోడుమూరు: కోడుమూరు లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కోడుమూరు కో లోకేటెడ్ వైద్యాధికారి శ్రీమంత్ మాదన్న ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీమంత్ మాదన్న మాట్లాడుతూ ప్రస్తుతము వర్షాలు కురుస్తున్నందున అంటూ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థినులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థినుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు వంటగదిని పరిశీలించి వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాటర్ ప్లాంట్ సక్రమ నిర్వహణ ముఖ్యమని వైద్యులు సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# అంకాళమ్మ వారికి విశేష పూజ

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (07.11.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారి సేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.



# గోపూజతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



మనగళం, ఓర్వకల్లు : ఆరోగ్యవంతమైన జీవన విధానం హిందుత్వమని, దేశానికి, సమాజానికి హిందూ జీవన విధానం శ్రీరామరక్ష అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు కె. శ్రీనివాసులు, గ్రామ పెద్దలు దుగ్గపూడి నాగిరెడ్డి, రాజశేఖర్ చౌదరి, ధర్మప్రచారమండలి సభ్యులు ఆరవీటి రమేశ్ శెట్టి, భజన మండలి అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నూతన మసీదు ప్రారంభోత్సవం



మనగళం, నంద్యాల : నూతన మసీదు (మస్జిద్–ఏ–అబ్బాస్ ర.జి) ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నట్లు మసీదు కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణంలోని జగజ్జనని నగర్ లో వెలసిన శ్రీ జగజ్జనని ఆలయం దాటిన కొద్ది దూరంలో మస్జిద్–ఏ–అబ్బాస్ ర.జి పేరున నూతన మసీదు నిర్మాణం పూర్తయిందన్నారు. మసీదు నిర్మాణానికి సహకరించిన ప్రతిఒక్కరికీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధగా శ్రీ జగజ్జనని ఆలయ కమిటీ సభ్యులకు సైతం వారు ధన్యవాదాలు తెలిపారు. మసీదు ప్రారంభమౌతున్న సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు ఉంటాయని, కులమ తాలకతీతంగా అందరు పాల్గొనాలని కోరారు. మధ్యాహ్నం భోజన సదుపాయం, అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మసీదు కమిటీ సభ్యులు తెలిపారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు







మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (07.11.2025) డా.యం . మహంతయ్య, హైదరాబాద్ వారిచే కార్తికమాహాత్మ్యంపై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీశివానీ కూచిపూడి నృత్యాలయం, గుడివాడ, కృష్ణజిల్లా వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శ్రీ విఘ్నరాజంభజే, వినాయక కౌత్వం, మూషికవాహన, భో..శంబో, శివతాండవం, అర్ధనారీశ్వరం, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు నిత్యకీర్తన, రాధాప్రియ, లాస్య, ధన్విక, విష్ణుప్రియ, సుధాతేజ్‌పాల్ తదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. 3 శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# సంపాదకీయం

**ప్రభుత్వ ఉద్యోగాలపై యువత ఆధారపడుతున్న ట్రెండ్**
– స్టార్టప్ ఆలోచన ఎందుకు లేదు?

"ప్రభుత్వ ఉద్యోగమే జీవిత భద్రత" ఈ భావన భారతీయ కుటుంబాల్లో ఇంతవరకు అత్యంత బలంగా వ్యవహరిస్తోంది. తల్లిదండ్రుల కోరిక, సమాజపు ఒత్తిడి, రెగ్యులర్ జీతం, పెన్షన్ భద్రత%ౌ% ఇవన్నీ కలగలిపి యువతను ఒకే దిశగా నడిపిస్తున్నాయి. అయితే ప్రశ్న ఏమిటంటేఇప్పటికీ ప్రభుత్వ ఉద్యోగమే విజయానికి ఏకైక ప్రమాణమా? స్టార్టప్‌లు, ఎంట్రప్రెన్యూర్‌షిప్ వైపు అడుగులు ఎందుకు తక్కువగా ఉన్నాయి?

ఇప్పటి ప్రపంచం వేగంగా మారుతోంది. యువత దగ్గర నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానయ%ఖశ్రీశ్రీ% ఉన్నా వాటిని ఉద్యోగం కోసం కాకుండా ఉద్యోగాలు సృష్టించే దిశగా ఎందుకు ఉపయోగించడంలేదు అనేది ఆలోచించాలి. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల కోసం లక్షల్లో పోటీ పడుతూ, సంవత్సరాల తరబడి కోచింగ్, ఒత్తిడి, నిరాశ అనుభవించే కంటే, తమ సొంత ప్రతిభను ఆచరణలో పెట్టే ధైర్యం చూపితే దేశం ఎదురుచూస్తున్న కొత్త ఆవిష్కరణలు వెలుగు చూడవచ్చు.

అయితే యువత స్టార్టప్‌ల వైపుకు వెళ్ళడాన్ని అడ్డుకుంటున్న మూడు ముఖ్య కారణాలు ఉన్నాయి.

మొదటిదిరిస్క్ భయం. వ్యాపారం అంటే రిస్క్, అపజయం అంటే కుటుంబం మరియు సమాజం నుంచి విమర్శ.

రెండవదిమార్గదర్శకత్వం లోపం. పాఠశాలలు, కళాశాలల్లో ఎంట్రప్రెన్యూర్‌షిప్ విద్యా భాగం కాదు.

మూడవదిఫైనాన్షియల్ సపోర్ట్ గురించి అవగాహన కొరత. ప్రభుత్వం, బ్యాంకులు, ఇన్క్యుబేటర్లు ఇచ్చే సహాయం గురించి చాలామందికి సమాచారం లేదు.

ఇంకా ఒక విషాదకర వాస్తవం: సమాజం ఇప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారిని "%ంవ్శ్రీవస%" అని చూసి, వ్యాపారం చేసే వారిని "%తీఅంఎ% తీసుకున్నవాడు" అని చూస్తోంది. మైండ్‌సెట్ మారాల్సింది ఇక్కడే. ప్రపంచ దేశాలు ఆవిష్కరణలతో, స్టార్టప్ సంస్కృతితో ముందుకు వెళ్తుంటే, భారత యువత ప్రతిభ కూడా ఆ దిశగా నడవాలి. బయటి దేశాల్లో స్టార్టప్‌లు దేశ ఆర్థికతను నడిపిస్తే, మన దేశంలో కూడా యువత ఆ ధైర్యం చేస్తే, నిరుద్యోగ సమస్యకు ఇదే సమాధానం కావచ్చు.

యువత ప్రభుత్వ ఉద్యోగాలు రాయొద్దని కాదుబీ కానీ అవే జీవితం చివరి లక్ష్యమని భావించే సిద్ధాంతం మారాల్సిన సమయం వచ్చింది. ఉద్యోగం కోసం చదివే యువత అవసరం, కానీ ఉద్యోగాలు సృష్టించే యువత దేశానికి మరింత అవసరం. రిస్క్‌తో కూడుకున్నప్పటికీ, సొంత కలను సాకారం చేసుకునే ప్రయాణం, మరింత సంతృప్తి ఇచ్చేది.

ప్రభుత్వం కూడా స్టార్టప్‌లు, స్కిల్ డెవలప్‌మెంట్‌కు పాఠశాల స్థాయి నుంచే ప్రోత్సాహం ఇవ్వాలి. కుటుంబాలు పిల్లలకు "చేసి చూడు, పొరపాటు అయితే మళ్లీ లేచి నిలబడవచ్చు" అనే బలాన్ని ఇవ్వాలి. సమాజం కూడా వ్యాపార సంస్కృతి ను గౌరవించే దిశగా మారాలి.

## నిత్య కళారాదంలో భాగంగా శ్రీ ఎన్. పద్మజ వారి బృందంతో సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న నిత్య కళారాదంలో భాగంగాధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (08.11.2025) శ్రీ ఎన్. పద్మజ మరియు వారి బృందం హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో విఘ్నరాజ,భో...శంభో, నమశ్శివాయతే, శివాష్టకం, తదితర గీతాలకు, అష్టకాలకు గగనశ్రీ, మోహనశ్రీ, కల్యాణి, హర్షిణి, శ్రావణి, అర్చన శైలజ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ తనుహన్సిత కూచిపూడి నృత్యాలయం, రాజమండ్రి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, సిద్ధివినాయక, తాండవనృత్యం, ఓం నమశ్శివాయ తదితర గీతాలకు రత్నకుమారి, దేవి, లావణ్య, రేణుక, పల్లవి, భ్రమరాంబిక, తేజస్వి తదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## నేషనల్ లీగల్ సర్వీసెస్ డే - ఉచిత న్యాయ సేవలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం



హైదరాబాద్, నవంబర్ 09, మనగళం ప్రజలకు న్యాయం అందరికీ సమానంగా అందాలన్న లక్ష్యంతో దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 09న నేషనల్ లీగల్ సర్వీసెస్ డేను నిర్వహిస్తున్నారు. న్యాయ వ్యవస్థ సామాన్యులకు అందుబాటులోకి రావడానికి, పేదలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం.

1995లో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (%చీూూూ%) ఏర్పడిన తర్వాత, చట్టపరమైన సహాయాన్ని దేశంలోని ప్రతి పౌరుడికి చేరవేయడానికి పలు చర్యలు తీసుకుంటోంది. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు లీగల్ ఎయిడ్ క్లినిక్స్, లోకో అదాలత్‌లు, పారా లీగల్ వాలంటీర్ల ద్వారా ప్రజలకు మద్దతు అందిస్తున్నారు. అయితే, ఈ సేవలు అందుబాటులో ఉన్న విషయం చాలామందికి తెలియకపోవడం వల్ల ప్రయోజనం పూర్తిగా ప్రజలకు చేరడం లేదు.

ఉచిత న్యాయ సహాయం అనగానే చాలా మంది అది కేవలం పేదలకు మాత్రమే అన్న అభిప్రాయం ఉంచుకుంటారు. కానీ చట్టపరంగా చూస్తే, సామాజిక, ఆర్థిక, లింగ, వయో పరమైన వివక్షకు గురైన ప్రతి పౌరుడికి ఈ సేవలు అందే హక్కు ఉంది. న్యాయవాదుల ఫీజులు భరించలేని జనానికి ఇది వరమని చెప్పాలి. ఇటీవలి కాలంలో లోకో అదాలత్‌ల ద్వారా పరిష్కరించిన కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. చిన్నచిన్న వివాదాలు, కుటుంబ సమస్యలు, భూ సంబంధిత కేసులు, రవాణా ప్రమాద పరిహారాలు వంటి వాటిని కోర్టుల్లో సంవత్సరాల పాటు సాగకుండా త్వరగా, సులభంగా, తక్కువ ఖర్చుతో పరిష్కరించటంలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోంది. మరోవైపు లీగల్ లిటరసీ కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు నిర్వహించడం ద్వారా న్యాయ హక్కులపై ప్రజల్లో చైతన్యం పెంపు జరుగుతోంది.

అయితే, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చట్టపరమైన హక్కులపై అవగాహన తక్కువగానే ఉంది. న్యాయ సేవల గురించి తెలిసినా, కోర్టులపై భయం, ప్రక్రియలపై అపోహలు ప్రజలను వెనక్కి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సభలు, సామాజిక సంస్థలు, స్థానిక మీడియా కలిసి న్యాయ అవగాహనను మరింత బలంగా ప్రజలకు చేరవేయాలి. నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా, ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాల్సింది ఒకటే న్యాయం ధనికులకు మాత్రమే కాదు, ప్రతి పౌరుడికి ఉన్న హక్కు. న్యాయ సహాయం పొందటం సిగ్గు కాదుబీ అది రాజ్యాంగం ఇచ్చిన హక్కు. ప్రజలు తమకు లభించే ఉచిత న్యాయ సేవలను తెలుసుకుని, అవసరమైతే వినియోగించడం సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొనడానికి తోడ్పడుతుంది.

## బ్యాంకుల్లో నగదు విత్‌డ్రా ఎన్నిసార్లు తీయవచ్చు?




న్యూఢిల్లీ, నవంబర్ 8, మనగళం: ప్రస్తుత సాంకేతిక యుగంలో డిజిటల్ చెల్లింపులో జోరుగా సాగుతున్నాయి. టీ దుకాణాల నుంచి బడా షాపింగ్ మాల్స్ వరకు యూపీఐ పేమెంట్స్ జరుగుతున్నాయి. యూపీఐ లావాదేవీలు జీవితంలో భాగంగా మారాయి. యూపీఐ చెల్లింపులకు ఎలాంటి ఫీజులు లేకపోవడంతో జోరుగా సాగుతున్నాయి. ఈ యూపీఐ లావాదేవీలు రోజువారీ జీవితాన్ని సులభతరం చేశాయి. దాంతో డబ్బును వేగంగా పంపడంతో పాటు తీసుకుకోవడం సాధ్యమవుతున్నది. అయినా, నేటికీ పలు నగరాలు, పట్టణాల్లో జనం ఇంకా ఆన్లైన్ చెల్లింపుల కంటే నగదు చెల్లింపులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. నగదు అవసరమైతే నగదును తీసుకునేందుకు బ్యాంకులు, ఏటీఎంలను ఆశ్రయిస్తుంటారు. అయితే, నగదు అవసరమైతే నెలకు ఎన్నిసార్లు తమ బ్యాంకు ఖాతా నుంచి డబ్బును విత్డ్రా చేసుకునేందుకు ఏమైనా పరిమితులు ఉన్నాయా? అనే అనుమానాలు కలుగుతుంటాయి.వాస్తవానికి ప్రతీ బ్యాంకుకు దాని సొంత పరిమితులను నిర్దేశిస్తుంటాయి. బ్యాంకులు కొన్ని లావాదేవీలు ఉచితంగా అందిస్తాయి. ఆ తర్వాత ప్రతి విత్డ్రాకు ఛార్జీలు విస్తాయి. ఎస్బీఐ, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఖాతా ఉంటే.. సాధారణంగా మూడు నుంచి ఐదుసార్లు ఉచితంగా విత్ డ్రా చేసుకోవచ్చు. అనంతరం ప్రతి లావాదేవీకి రూ.10 నుంచి రూ.20 వరకు ఛార్జీలు విధిస్తారు. ఈ పరిమితి ఏటీఎంలకు సైతం వర్తిస్తుంది. హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి ప్రైవేటు బ్యాంకులు తమ కస్టమర్లకు ఐదుసార్లు ఉచిత నగదు ఉపసంహరణకు అవకాశం ఇస్తుంది. అయితే, మీరు మీ బ్యాంకు ఏటీఎం నుంచి నగదును విత్డ్రా చేసుకుంటే ఈ పరిమితి దాటిన తర్వాత ఛార్జీలు ఎక్కువగా విధిస్తాయి.ఒక్కో బ్యాంకు ఒక్కో విధంగా చార్జీ విధిస్తుంటాయి. నగరం, పట్టణాన్ని బట్టి ఈ రూల్స్ మారుతూ వస్తుంటాయి. మెట్రోపాలిటన్ ప్రాంతాల్లోని ఏటీఎంల లావాదేవీ పరిమితులు తక్కువగా ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో, బ్యాంకులు కస్టమర్లకు మరింత సౌలభ్యాన్ని అందిస్తాయి. కాబట్టి వారు నగదు తీసుకునే ప్రతిసారీ పట్టణానికి వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఇది గ్రామీణ వినియోగదారులకు సౌలభ్యాన్ని అందిస్తుంది. నగదు ఉపసంహరణ పరిమితులు ఏటీఎంలకు మాత్రమే కాకుండా బ్యాంకు శాఖలకు వర్తిస్తాయి. కొన్ని బ్యాంకులు నెలకు మూడు ఉచిత కౌంటర్ ఉపసంహరణలను అనుమతి ఇస్తున్నాయి. ఆ తర్వాత సర్వీస్ చార్జీలు వర్తింపజేస్తాయి. ఇది ప్రతి బ్యాంకు నియమాల ప్రకారం మారుతూ వస్తుంది. మొత్తం నగదు, నగదు ఉపసంహరణ పరిమితి, బ్యాంక్, అకౌంట్ వేరియంట్ బట్టి మారుతుంది.

## కాసులు కురిపించిన ఐపీఓలు..!



న్యూఢిల్లీ, నవంబర్ 8 , మనగళం: స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే వారికి ఐపీఓ గురించి తెలిసే ఉంటుంది. ఇక్కడ కంపెనీలు నిధుల్ని సేకరించేందుకు.. తమ షేర్లను పబ్లిక్‌లోకి తీసుకొస్తాయి. ఇక్కడ మెయిన్ బోర్డు ఐపీఓలు ఉంటాయి. ఎస్ఎంఈ ఐపీఓలు ఉంటాయి. ఈ ఏడాదిలో ఇన్వెస్టర్లకు కాసుల పండించిన ఈ ఐపీఓల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఇక్కడ కొన్ని ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేశాయి. మరికొన్ని ఏకంగా మూడింతల లాభం కూడా అందించాయి.మీరు పెట్టుబడుల కోసం స్టాక్ మార్కెట్‌ను ఎంచుకుంటే.. కచ్చితంగా రిస్క్ ఫ్యాక్టర్‌ను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. అందుకే నిపుణుల సలహా తీసుకోవాలి. ఆయా కంపెనీల గురించి పూర్తిగా విశ్లేషించి.. సరైన సమయంలో సరైన దాన్ని ఎంచుకొని పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఇక వీటిల్లో ఐపీఓ (ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్) గురించి స్పెషల్‌గా చెప్పనక్కర్లేదు. ఇక్కడ ఆయా కంపెనీలు తమ వ్యాపార విస్తరణ లేదా ఇతర ఆర్థిక అవసరాల కోసం స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయ్యేందుకు ప్రజల నుంచి మూలధనాన్ని సేకరిస్తుంటాయి.

## సరికొత్త చరిత్ర సృష్టించిన అభిషేక్..!





న్యూఢిల్లీ, నవంబర్ 8 మనగళం: టీ20ల్లో వీరబాదుడుకు కేరాఫ్ అయిన అభిషేక్ శర్మ మరో రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియా పర్యటనలో దంచికొడుతున్న అభిషేక్ పొట్టి క్రికెట్‌లో వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ రికార్డు సృష్టించాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ 27 ఇన్నింగ్స్‌ల్లో 1,000 రన్స్ పూర్తి చేసుకోగా.. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌ల్లో ఈ మార్క్ చేరుకున్నాడు.పొట్టి క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న అభిషేక్ శర్మ పరుగుల ప్రవాహం కొనసాగుతోంది. ఐపీఎల్ విధ్వంసాన్ని అంతర్జాతీయ మ్యాచుల్లోనూ చూపిస్తున్న అభి.. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 1,000 పరుగులు సాధించాడు. కోహ్లీ టాప్‌లో ఉండగా.. కేఎల్ రాహుల్ (29 ఇన్నింగ్స్‌లు), సూర్యకుమార్ యాదవ్(31 ఇన్నింగ్స్‌లు), రోహిత్ శర్మ(40 ఇన్నింగ్స్‌లు)లు టాప్-5లో ఉన్నారు. బంతుల పరంగా చూస్తే అభిషేక్‌దే అగ్రస్థానం.ఈ డాషింగ్ బ్యాటర్ 528 బంతుల్లో వెయ్యి పరుగులు అందుకున్నాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో, ఇంగ్లండ్ చిచ్చరపిడుగు ఫిల్ సాల్ట్ 599 బంతుల్లో ఈ ఫీట్ సాధించారు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ 604 బంతుల్లో, ఆండ్రూ రస్సెల్(వెస్టిండీస్), ఫిన్ అలెన్(న్యూజిలాండ్)లు 609 బంతుల్లో వెయ్యి క్లబ్‌లో చేరారు.

## కోయంబత్తూర్ ఘటనపై నటుడు విశాల్ ఆవేదన..

న్యూఢిల్లీ, నవంబర్ 8 ,మనగళం: భారత్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డుల మధ్య వివాదాస్పదంగా మారిన ఆసియా కప్ ట్రోఫీ అంశంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ క్రికెట్ మండలి సమావేశాల సందర్భంగా, బీసీసీఐ కార్యదర్శి దేవ్జిత్ సైకియా, పీసీబీ ఛైర్మన్ మొహసిన్ నఖ్వి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు ఒక నెల రోజులుగా అపరిష్కృతంగా ఉన్న ఈ ట్రోఫీ వివాదాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఇద్దరు పెద్దలు అంగీకరించినట్లు దేవజిత్ సైకియా వెల్లడించారు. ఈ ఇద్దరు ప్రతినిధుల సమావేశానికి ఐసీసీ మధ్యవర్తిత్వం వహించడం గమనార్హం.బీసీసీఐ కార్యదర్శి దేవ్జిత్ సైకియా దుబాయ్‌లో పీసీబీ ఛైర్మన్ మొహసిన్ నఖ్వితో భేటీ అయ్యారు. ఇది అధికారిక ఐసీసీ సమావేశం కానప్పటికీ, ఈ వివాదం పరిష్కారం కోసం ఐసీసీ బయట ఈ భేటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు బోర్డు పెద్దలు ఆసియా కప్ ట్రోఫీకి సంబంధించిన వివాదాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అంగీకరించారు. ఈ చర్చలు సజావుగా సాగడానికి సంజోగ్ గుప్తా, ఇమ్రాన్ ఖ్వాజా మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా వెల్లడించింది.దేవ్జిత్ సైకియా మాట్లాడుతూ.. “పీసీబీ చీఫ్ మొహసిన్ నఖ్వితో మా సమావేశం సానుకూలంగా జరిగింది. ఈ వివాదం ఐసీసీ అధికారిక ఎజెండా కానప్పటికీ, దానిని పరిష్కరించడానికి ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకు ఐసీసీకి ధన్యవాదాలు. ఇద్దరు నాయకులు సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుకుంటున్నారు.” అని తెలిపారు.సెప్టెంబర్ 28న జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, పాకిస్తాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి కప్ గెలుచుకుంది. అయితే, ఈ విజయం సాధించి ఒక నెల రోజులు



గడిచినా భారత జట్టుకు ఇప్పటికీ ఆసియా కప్ ట్రోఫీ దక్కలేదు. గతంలో ఈ వివాదంపై తీవ్ర చర్చ జరిగింది. మొహసిన్ నఖ్వి ఐసీసీ సమావేశానికి హాజరు కాకపోవచ్చునని వార్తలు వచ్చినా, ఆయన హాజరై బీసీసీఐ ప్రతినిధులతో మాట్లాడారు.ట్రోఫీ వివాదాన్ని పరిష్కరించడానికి గతంలో కూడా అనేక సమావేశాలు జరిగాయని, కానీ వాటిలో ముఖ్యమైన విషయాలపై చర్చించినా పరిష్కారం దొరకలేదని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. ఈ బోర్డు సమావేశాల్లో బీసీసీఐ తరపున వివిధ నాయకులు ప్రాతినిధ్యం వహించారు. దేవజిత్ సైకియా బీసీసీఐ తరపున ప్రాతినిధ్యం వహించారు. సీఈసీ సమావేశంలో బీసీసీఐ తరపున అరుణ్ సింగ్ ధూమల్ పాల్గొన్నారు.


## వర్షంతో మ్యాచ్ రద్దు.. టీమిండియాకు సిరీస్ కప్!

న్యూఢిల్లీ, నవంబర్ 8 , మన గళం, : ఆసియా కప్ ఛాంపియన్ భారత జట్టు (%ఋఝఎ ×అఒఋఝ%)మరో పొట్టి సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాతో జరగాల్సిన చివరి టీ20 వర్షార్పణం కావడంతో 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం.. ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది.



## అవును.. విజయ్‌ని పెళ్లి చేసుకుంటా






హైదరాబాద్, నవంబర్ 8 ,మనగళం: టాలీవుడ్ లవ్‌బర్డ్స్‌గా పేరుగాంచిన యంగ్ హీరో విజయ్ దేవరకొండ , నేషనల్ క్రష్ రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఇటీవలే వీరి నిశ్చితార్థం కూడా జరిగినట్లు వార్తలు వచ్చాయి. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఇంతలోనే వీరి పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు మరో వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఈ పెళ్లి వార్తల వేళ రష్మిక ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రష్మిక ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అభిమానులతో సరదాగా ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఓ అభిమాని ‘మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారు..? పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారు..?’ అని ప్రశ్నించారు. దీనికి రష్మిక స్పందిస్తూ.. ‘యానిమేటర్ నరుటోతో డేట్ చేస్తాను. పెళ్లి విజయ్‌ని చేసుకుంటా’ అంటూ సమాధానం ఇచ్చింది. రష్మిక సమాధానంతో అక్కడున్న వారంతా గట్టిగా అరుస్తూ.. కంగ్రాట్స్ చెప్పారు. ప్రస్తుతం రష్మిక కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు వీరి వివాహం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్నట్లు టాక్. మరోవైపు రష్మిక నటించిన తాజా చిత్రం ‘ది గర్ల్ ఫ్రెండ్’ నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే.

## మనసు బాగోలేకపోతే శ్మశానానికి వెళ్లి వస్తా..





హైదరాబాద్, నవంబర్ 8 ,మనగళం: మనసు బాలేకపోతే బయటికి షికారుకి వెళ్లి రావడం.. సినిమాకి వెళ్లడం. ట్రావెలింగ్‌కి వెళ్లడం చూస్తూ ఉంటాం. కానీ తన మనసు బాలేగకపోతే శ్మశానానికి వెళ్లి వస్తానని చెబుతుంది టాలీవుడ్ బ్యూటీ కామాక్షి భాస్కర్ల. పొలిమేర సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ తన సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొనగా.. ఈ ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.కామాక్షి మాట్లాడుతూ.. నా మనసు బాలేనప్పుడు బాగా డిప్రెషన్‌లోకి వెళ్లినప్పుడు శ్మశానానికి వెళ్లి వస్తుంటా. అక్కిడికి వెళితే ఒక తెలియని ప్రశాంతత దొరుకుతుంది. చాలా ఎనర్జీ వస్తుంది. మైండ్ కూడా ఎంతో రిలీఫ్‌గా అనిపిస్తుందంటూ ఈ భామ చెప్పుకోచ్చింది. అయితే కామాక్షి మాటలను విన్న నెటిజన్లు.. హారర్ సినిమాలు చేసి చేసి కామాక్షి అందులోనే జీవిస్తుందంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమాల చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. నాని కాసరగడ్డ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

## ప్రొద్దుటూరు దసరా డాక్యుమెంటరీ ఓటీటీలో స్ట్రీమింగ్

హైదరాబాద్, నవంబర్ 8 ,,మనగళం : రాయలసీమలోని ప్రొద్దుటూరు పట్టణంలో దసరా ఉత్సవాలు ఎంత ఘనంగా వైభవంగా జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ వేడుకలను చూడటానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలే ప్రజల కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు వచ్చి తిలకిస్తారు. అయితే ఈ అద్భుతమైన దసరా వేడుకల వైభవాన్ని దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో మురళీ కృష్ణ తుమ్మ అనే దర్శకుడు దీనిపై ఓ ప్రత్యేక డాక్యుమెంటరీని రూపొందించారు.‘బాల్కనీ ఒరిజినల్స్’ బ్యానర్ మీద, బుశెట్టి జువెల్లర్స్ సమర్పణలో ప్రేమ్ కుమార్ వలపల ఈ డాక్యుమెంటరీని నిర్మించారు. ఈ డాక్యుమెంటరీని కొత్త టీం అద్భుతంగా, కన్నుల పండువగా తెరకెక్కించిందని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అక్టోబర్ 31న విడుదలై మంచి ఆదరణ పొందిన ఈ డాక్యుమెంటరీ తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ తెలుగు ఓటీటీ సంస్థ అయిన ఈటీవీ విన్ లో ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. సుమారు 40 నిమిషాల నిడివి ఉన్న ఈ డాక్యుమెంటరీ.. ప్రొద్దుటూరులో జరిగే దసరా ఉత్సవాలు, ఆచారాలు, సాంస్కృతిక వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించింది. ఈ డాక్యుమెంటరీకి స్టార్ సర్కిల్స్ డిజిటల్ ప్రమోషన్స్ అందించగా, కిలారి సుబ్బారావు పీఆర్‌ఓగా వ్యవహరించారు. ‘బాల్కనీ ఒరిజినల్స్’ బ్యానర్ నుంచి మరిన్ని సినిమాలు, డాక్యుమెంటరీలు రానున్నాయని సమాచారం.




## రుక్మిణీ వసంత్ పేరుతో మోసం.. అభిమానులకు హెచ్చరిక!



హైదరాబాద్, నవంబర్ 8 ,,మనగళం: ‘సప్తసాగరాలు దాటి’ చిత్రంతో తెలుగు, కన్నడ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నటి రుక్మిణీ వసంత్ తాజాగా సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తన పేరును దుర్వినియోగం చేస్తూ మోసాలు జరుగుతున్నాయని ఆమె బహిరంగంగా హెచ్చరించారు. రుక్మిణీ వెల్లడించిన వివరాల ప్రకారం, గత కొన్ని రోజులుగా ఒక వ్యక్తి 9445893273 అనే నంబర్ ద్వారా ఆమె లాగా మాట్లాడుతూ, అభిమానులను, సినీ పరిశ్రమ వ్యక్తులను, బ్రాండ్ ప్రతినిధులను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఆ వ్యక్తి తన స్వరాన్ని కూడా రుక్మిణీలా మార్చి మాట్లాడుతున్నందున చాలా మంది అయోమయానికి గురవుతున్నారని ఆమె తెలిపింది.దీనిపై రుక్మిణీ క్లారిటీ ఇస్తూ.. ఆ నంబర్ నాది కాదు. ఆ నంబర్ నుంచి వచ్చే కాల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దు. నా పేరును, స్వరాన్ని వాడి మోసాలు చేయడం సైబర్ నేరం. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాను, అవసరమైతే పోలీసు కేసులు కూడా పెడతాను అని తెలిపారు.

# కర్నూలు ప్రగతి రథ సారథి..శ్రీహర్ష





తరువాయి భాగాము















అభిప్రాయమేంటంటే తాను తక్కున ఒక్కటే చెబుతారు. అందరూ అలాగే ఉండరని, తనకో అవకాశమిస్తే స్వచ్ఛ రాజకీయాలను నెరిపి,ప్రజల మదిలో పదిలంగా పది కాలాల పాటు నిలుస్తానంటోన్న..ధీశాలాయన.

నిరంతర..సేవకుడే : అవసరార్థులైన..అంటే నిజమైన బాధితులు ఎవ్వరైనా తనను కర్నూలు నగరంలోని స్థానిక బిర్లా గేట్ లో ఉన్న ఐకాన్ ప్లాజాలోని తన కార్యాలయంలో ఎప్పుడైన నేరుగా కలవవచ్చుంటున్నారాయన. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 77996 67733లో నైనా ఏ సమయంలోనైనా సంప్రదించి, తగిన చేయూత పొందవచ్చుంటోన్న తాను...ఓ..మనసున్న మానవతావాదే.

యువతకు...సందేశం : డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి,క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుని, జీవితాన తామెంచుకున్న లక్ష్యాలను సాధించి,స్థిరపడి,తమకు వీలైనంతలో మరో పది మందికి ఉపకరించాలని యువతకు సూచిస్తున్న తాను...ఓ..మార్గదర్శి,ఓ..దిశా నిర్దేశకుడే.

మహిళాభ్యుదయవాది : విద్యార్జనతోనే జీవన వికాసం సిద్ధిస్తుందంటుంటారాయన. మహిళలు ఉన్నత విద్యలను అభ్యసించి, ఉద్యోగాల్లో స్థిరపడి ఆర్థిక స్వావలంబన సాధిస్తేనే మహిళల అభ్యున్నతి అన్నది సాధ్యపడుతుందంటారాయన.

అన్నదాతల..పక్షపాతి : ఆరుగాలం శ్రమించి, స్వేదాన్ని చిందించి,పుడమిలో బంగారు పంటలు పండించే రైతన్నలకు తగిన చేయూత లభించడం లేదన్నది తన అభిప్రాయం. కల్తీ ఎరువులు, క్రిమిసంహారక మందుల సమస్య,గిట్టుబాటు ధరలు లేకపోవడం, అప్పులు,ప్రభుత్వాల పరంగా ఆశించిన, అవసరమైన మేర చేయూత లేకపోవడం తదితర సమస్యలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం,అధికార యంత్రాంగం తోడ్పాటునందిం చాలంటోన్న తాను...రైతన్నల పక్షపాతి.

జీవితాశయం : తమ స్వచ్ఛంద సంస్థ కర్నూలు ప్రగతి సమితి ద్వారా సేవా కార్యక్రమాలను మరింత అధికం చేయడం, తద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి అహరహం శ్రమించడం, గుండ్రేవుల ప్రాజెక్టు సాధనలే తన జీవితాశయమంటోన్న తాను.. నిస్సందేహంగా.. ఓ..ప్రజాహితైషి.



(యస్.బి.నందకిషోర్,సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్ : 80087 88416 )

## 35 టన్నుల బంగారం విక్రయం.. వాస్తవం ఏమిటి?




న్యూఢిల్లీ, నవంబర్ 8, మన గళం, భారత ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డాలర్లు విక్రయిస్తుందన్న వార్తలు వచ్చాయి. డాలర్లతో పాటు ఏకంగా 35 టన్నుల బంగారం విక్రయించిందనే వార్తలూ సోషల్ మీడియాలో చక్కర్లు కోడుతున్నాయి. ఈ వార్తలపై రిజర్వ్ బ్యాంక్ తాజాగా క్లారటీ ఇచ్చింది. పసిడి విక్రయించిందన్న క్లెయిమ్స్ కొట్టి పారేసింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా పడిపోతోంది. జీవన కాల కనిష్ఠాల వద్ద ట్రేడవుతోంది. దీంతో రూపాయికి మద్దతుగా దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపడుతోంది. అయితే, ఈ క్రమంలోనే బంగారం విక్రయం వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ తన నిల్వల నుంచి 35 టన్నుల బంగారం (35000 కిలోల పసిడి) విక్రయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారాన్ని తాజాగా కేంద్ర ప్రభుత్వం ఖండించింది. బంగారం విక్రయంపై వచ్చిన పలు వార్తా కథనాలు, సోషల్ మీడియా పోస్టులు అవాస్తవమని స్పష్టం చేసింది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీగా బంగారం విక్రయించిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం సైతం వెల్లడించింది. ఎలాంటి ధ్రువీకరణ లేకుండా ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని తెలిపింది. ఎవరికీ ఇలాంటి తప్పుడు వార్తలను ఫార్వర్డ్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. ఆర్థిక పరమైన ప్రకటనలు, నిర్ణయాల వంటి సమాచారాన్ని రిజర్వ్ బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్లో ధ్రువీకరించుకోవాలని సూచించింది. మరోవైపు.. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. దానిని రిజర్వ్ బ్యాంక్ రీపోస్ట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆధారాలు లేని ప్రచారాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరింది. ఏ సమాచారం కోసమైనా దయచేసి తమ అధికారిక వెబ్‌సైట్లోకి వెళ్లాలని విజ్ఞప్తి చేసింది.అంతర్జాతీయంగా ప్రస్తుతం అనిశ్చిత పరిస్థితులు ఉన్నాయి. వివిధ దేశాల మధ్య యుద్ధాలు, ద్రవ్యోల్బణం భయాలతో బంగారానికి డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఇందుకు కేంద్ర బ్యాంకులు సైతం ఓ కారణంగా చెప్పవచ్చు. ఎందుకంటే భారీగా బంగారం నిల్వలు పెంచుకుంటున్నాయి. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు చూసుకుంటే వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు ఏకంగా 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు ప్రపంచ స్వర్ణ మండలి గణాంకాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ నెలలోనే 39 టన్నుల బంగారాన్ని వివిధ కేంద్ర బ్యాంకులు కొనుగోలు చేసిటన్లు డబ్ల్యూజీసీ తెలిపింది. ఒక్క ఉజ్బెకిస్థాన్ మాత్రమే 4 టన్నుల బంగారాన్ని విక్రయించింది.

## రూ.10 వేల కోట్ల విరాళం..!

న్యూఢిల్లీ, నవంబర్ 8, మన గళం, భారతదేశంలో అత్యంత సంపాదించే వారిలో ముందుగా అంబానీ, అదానీ, టాటా, బిర్లా కంపెనీలు ఉంటాయని చెప్పొచ్చు. అయితే వీరు సంపాదించే వాటిల్లో నుంచి విరాళాలకు కూడా కేటాయిస్తారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధి ఇలాంటి వాటి కోసం తరచుగా డొనేట్ చేస్తూనే ఉంటారు. మరి ఏడాది వ్యవధిలో.. బిలియనీర్లు తమ సంపదలో వేటి కోసం ఎంత వెచ్చించారో ఇప్పుడు తెలుసుకుందాం.ఇటీవల భారతదేశంలోని అత్యంత ధనవంతులు.. వారి విరాళాలకు సంబంధించి.. ది ఎడెలిగివ్ అండ్ హురూన్ ఇండియా ఫిలాంత్రపీ లిస్ట్ విడుదల చేసింది. ఇక్కడ మొత్తంగా 191 మంది.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అంటే 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 మధ్య రూ. 10,380 కోట్లు డొనేట్ చేశారు. ఇక్కడ వేర్వేరు అవసరాల కోసం దీనిని వెచ్చించారు. మూడేళ్ల కిందటితో పోలిస్తే ఈ విరాళం 85 శాతం ఎక్కువ కావడం విశేషం. కొందరు వేల కోట్లు దానం చేస్తే.. కొందరు వందల కోట్లు.. మరికొందరు తమకు తోచినంత విరాళంగా ఇచ్చారు. అయితే ఇక్కడ మొత్తంగా చూస్తే.. విరాళం అనేది ఎడ్యుకేషన్ (విద్య) సెక్టార్‌కు ఎక్కువగా వచ్చింది. ఆ తర్వాతి స్థానాల్లో ఆరోగ్య సంరక్షణ (హెల్త్ కేర్), సామాజిక అభివృద్ధి వంటివి ఉన్నాయి.ఇక్కడ విరాళం అనేది నేరుగా డబ్బు అందించినవి ఉన్నాయి.. ఇతర రూపాల్లో వెచ్చించినవి కూడా ఉన్నాయి. ఏడాది వ్యవధిలో కనీసం రూ. 5 కోట్లకుపైగా విరాళం అందించిన వారికి ఈ లిస్టులో ఎడెల్‌గివ్, హురూన్ చోటు కల్పించాయి.వీరందరిలో టాప్ మోస్ట్ డోనార్‌గా శివ్ నాడార్ అండ్ ఫ్యామిలీ ఉంది. గత ఐదేళ్లలో నాలుగోసారి వీరు టాప్‌లో నిలిచారు. మొత్తంగా రూ. 2708 కోట్లు డొనేట్ చేశారు. ఇక్కడ రోజుకు సగటున చూస్తే రూ. 7.40 కోట్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే 26 శాతం విరాళం పెరిగింది. రెండో స్థానంలో ముకేశ్ అంబానీ రూ. 626 కోట్లతో రెండో స్థానంలో ఉన్నారు. ఇది గతేడాదితో పోలిస్తే 54 శాతం పెరిగింది. తర్వాత రూ. 446 కోట్లతో బజాజ్ ఫ్యామిలీ ఉంది.ఇక్కడ శివ్ నాడార్ విరాళం అంతకుముందుతో చూస్తే రూ. 555 కోట్లు పెరిగింది. ముకేశ్ అంబానీ ఈసారి అదనంగా రూ. 219 కోట్లు డొనేట్ చేశారు. హిందుజా ఫ్యామిలీ రూ. 179 కోట్లు ఎక్కువగా విరాళం అందించింది. ఇక్కడ టాప్- 3 డోనార్లలో చూస్తే.. శివ్ నాడార్, ముకేశ్ అంబానీది చూస్తే పూర్తిగా ఎడ్యుకేషన్‌కే వెచ్చించారు. మొత్తం విరాళంలో ఎడ్యుకేషన్ సెక్టార్‌కు వచ్చిన విరాళం రూ. 2,392 కోట్లు. మొత్తం 107 మంది రూ. 5 కోట్లకుపైగా డొనేట్ చేశారు. హిందుజా ఫ్యామిలీ మాత్రం పూర్తిగా ఆరోగ్య సంరక్షణ విభాగానికి కేటాయించింది. ఇక్కడ మొత్తం 89 డొనేషన్లు రాగా.. ఈ మొత్తం రూ. 971 కోట్లతో రెండో స్థానంలో ఉంది. బజాజ్ ఫ్యామిలీ కూడా ఇక్కడ రూ. 148 కోట్లు వెచ్చించింది. అదానీ కుటుంబం రూ. 386 కోట్ల విరాళం అందించగా.. ఎక్కువగా విద్య కోసమే కేటాయించింది.ఇతర విభాగాల వారీగా చూస్తే.. ముకేశ్ అంబానీ కుటుంబం రూ. 171 కోట్లు.. పర్యావరణం, సుస్థిరాభివృద్ధి కోసం కేటాయించింది. ఆర్ట్స్, కల్చర్, హెరిటేజ్ విభాగంలో రూ. 309 కోట్ల డొనేషన్ వచ్చింది. ఇక్కడ నంద్‌లాల్ రుంగ్తా అండ్ ఫ్యామిలీ నుంచి ఎక్కువగా ఉంది. రూరల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో రూ. 301 కోట్ల విరాళం అందింది. ఇక్కడ టాప్ డోనార్‌గా హిందుజా ఫ్యామిలీ ఉంది. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగానికి రూ. 214 కోట్లు రాగా.. నందన్ నీలేకని రూ. 171 కోట్లు ఇచ్చారు. ఎకోసిస్టమ్ బిల్డింగ్ సెక్టార్‌లో రూ. 193 కోట్ల విరాళంలో నందన్ నీలేకని రూ. 169 కోట్లు ఇచ్చారు. స్పోర్ట్స్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంలో రూ. 158 కోట్ల డొనేషన్లు రాగా.. ఇక్కడ అంబానీ ఫ్యామిలీ రూ. 127 కోట్లు ఇచ్చింది.హైలెట్స్ ఒకసారి చూస్తే.. ఈ ఉదారవాదుల లిస్టులో 24 మంది మహిళలు ఉన్నారు. వీరిలో రోహిణీ నీలేకని (66) రూ. 204 కోట్లతో టాప్‌లో నిలిచారు. వీరిలో టాప్- 25 గత మూడేళ్ల వ్యవధిలో రూ. 50 వేల కోట్లకుపైగా డొనేట్ చేశారు. జెరోధా కో ఫౌండర్ నిఖిల్ కామత్ (39) వరుసగా నాలుగో సారి యంగెస్ట్ ఫిలాంత్రపిస్ట్‌గా నిలిచారు.

# కర్నూలు ప్రగతి రథ సారథి..శ్రీహర్ష

- ఎగువ మధ్యతరగతి కుటుంబాన జన్మించాడు
- వ్యవసాయ, ప్రైవేటు ఉద్యోగ నేపథ్యమున్న ఇంట పెరిగాడు
- తల్లి, దండ్రుల నుంచి ఆదర్శ భావాలను, నైతిక విలువలను వారసత్వంగా పుణికి పుచ్చుకున్నాడు
- బాల్యం నుంచి స్వతహాగా తనలో సేవాగుణమన్నది మెండు
- ఉన్నత విద్యలను అభ్యసించాడు
- సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాడు
- మరో పదుగురికి ఉపాధి ప్రదాతవ్వాలనే సదాశయంతో సాఫ్ట్ వేర్ కంపెనీని స్థాపించాడు
- సమాజ సేవలో నిరంతర సేవకుడై..ముందుకు సాగుతోన్న సేవాతత్పరుడు
- ప్రజా సేవకు ఎమ్మెల్యే కావాలని తపిస్తోన్న...సత్యవాది
- స్వచ్ఛ రాజకీయాలు నెరపడం సాధ్యమేనంటోన్న...ధీశాలి
- అన్నదాతలకు ప్రభుత్వం,అధికార యంత్రాంగం చేయూతనివ్వాలంటోన్న రైతన్నల పక్షపాతి
- డ్రగ్స్ రహిత సమాజం సిద్ధించే దిశగా యువత సాగాలని సూచిస్తున్న...మార్గదర్శి
- గుండ్రేవుల ప్రాజెక్టు సాధన,నిరంతర సేవా కార్యకలాపాల నిర్వహణయే తన జీవితాశయమంటోన్న...సమాజహితైషి

**...నిగర్వి,నిరాడంబరుడు,పరోపకారి,బిల్డర్,కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకుడు యం.శ్రీహర్ష...జీవిత విజయ ప్రస్థానమిది...**













(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : "...యోచించనిదే..ఒనగూరవు అన్నీ, అదే ఆలోచిస్తే...అంది వచ్చేవి,ఎదురొచ్చి,స్వాగతించి, అందలమేసేవి..ఎ(న్నె)న్నో..ఎవరో వస్తారు, ఏదో చేస్తారని మిన్నకుండిపోతే...చేకూరవేవీ, అందుకే సమాజం నాకేమిచ్చిందని కాకుండా, సభ్య సమాజానికి నేనేం చేశానని మనల్ని మనమే ప్రశ్నించుకోవాలి, ఆ దిశగా ఆత్మ పరిశీలన చేసుకుంటే...నే..సమాజం బాగుంటుందనే...విశాల భావాలాయనవి. కాబట్టే..ఉన్నత విద్యలను అభ్యసించి, సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా ఎదిగి,మరో సాఫ్ట్ వేర్ కంపెనీకి అధినేతగ మారి,ప్రగతి పథాన ఆశించిన, అవసరమైన మేర చర్యలు కొరవడిన కర్నూలు నియోజకవర్గ ప్రగతికి తన సొంత లాభం కొంతమానుకుని,ఆ దిశగా వడి,వడిగా అడుగులేస్తున్నారాయన. తానే..బిల్డర్,కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకుడు..యం.శ్రీహర్ష. తన జీవిత విజయ నేపథ్యంలోని పలు విశేషాల సమాహారం...మన గళం పాఠకులకు..ప్రత్యేకం..."

స్వగతం :
పూర్తి పేరు : యం.శ్రీహర్ష
తల్లి,దండ్రులు : విజయలక్ష్మి,పుల్లయ్య దంపతులు
స్వస్థలం : గిద్దలూరు
పుట్టిన తేదీ : 13 ఆగస్టు,1983

కుటుంబ నేపథ్యం : వారిది ఎగువ మధ్యతరగతి కుటుంబం. పెద్దలకు 30 ఎకరాల వ్యవసాయ భూములుండేవి. తన తండ్రి దుబాయిలో పేపర్ మిల్లులో పని చేసేవారు. అమ్మ కుటుంబ బాధ్యతల నిర్వర్తణలో తన తండ్రికి తగిన సహాయ,సహకారాలను అందజేసేవారు. వారు తమ తల్లి,దండ్రులకు మొత్తం ఇద్దరు సంతానం. సంతానంలో తానే పెద్ద,తనకో తమ్ముడున్నారు.

కుటుంబం : ఆ దంపతులకు మే 26,2013లో వివా హమైంది. తన జీవిత సహధర్మచారిణి పేరు సుజిత భవాని, తాను సాఫ్ట్ వేర్ ఉద్యోగినిగా విధులు నిర్వర్తిస్తూనే,కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తన భర్తకు తగిన చేయూతను అందజేస్తున్నారు. ఆ దంపతులకు మొత్తం ఇద్దరు సంతానం. వారి పేర్లు గౌతాంశ,గగన్ సుహాస్,వారిద్దరూ హైదరాబాద్ లో 2వ తరగతి చదువుతున్నారు.

విద్యాభ్యాసం : తాను పదో తరగతి దాకా కర్నూలు నగరంలోని కె.ఎన్.ఆర్.సెంట్రల్ స్కూల్ లో చదివారు. ఆనక ఇంటర్ ఒంగోలులోని సెయింట్ జోసెఫ్ కళాశాల నుంచి పూర్తి చేశారు. డిగ్రీ కోర్సును కర్నూలు డిగ్రీ కాలేజీలో చదివారు. ఆపై సాఫ్ట్ వేర్ సంబంధిత సర్టిఫికేషన్ కోర్సులను అభ్యసించారు. ఆనక మిడిల్ ఈస్ట్ లో 3 ఏళ్ల కాలం పాటు సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా విధులు నిర్వర్తించారు.

ఉద్యోగి నుంచి అధినేతయ్యారు : తాను మూడేళ్ల కాలం పాటు సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పని చేశాక, ఎంత కాలం ఒకరి కింద పని చేయడం,తానే స్వశక్తితో ఎదిగి, ఇంకొందరి ఉపాధికి ఊతమివ్వాలనే లక్ష్యంతో 2011 లో ఓ స్టార్టప్ కంపెనీని ప్రారంభించారు. హ్యాక్రిసాఫ్ట్ అనే పేరుతో తాను ఆరంభించిన కంపెనీ 2014 నాటికే ఓ మంచి పేరును తెచ్చుకుంది.

స్ఫూర్తి-ఆదర్శం : తనకు తానే స్ఫూర్తి, తనకు తానే ఆదర్శం. సమాజంలోని సమస్యలు తనను తీవ్రంగా కలచివేశాయి.

రుచి-అభిరుచి: తాను స్వతహాగా మంచి భోజనప్రియుడు. చికెన్,ఎగ్స్ ఎక్కువగా తీసుకుంటుంటారు. ఇక అభిరుచులంటే వ్యాయామం,షూటింగ్, క్రికెట్,నిరంతర సేవా కార్యక్రమాలే.

బాధ-ఆనందం : 2024 సార్వత్రిక ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి,కొంత పెద్ద మొత్తాలనే వెచ్చించారు. అయితే కేవలం వంద ఓట్లు వచ్చాయి. దీంతో కర్నూలు ప్రగతికి చేయూతనివ్వాలనే సదాశయంతో తాను బరిలో నిలిచినా, తన మేనిఫెస్టో ను ఓటర్లు గుర్తించలేదని చాలా బాధపడ్డారాయన. ఇక ఆనందించిన సందర్భాలంటే ప్రజా సమస్యల పరిష్కారం,వారి సేవలో తరించిన,తరిస్తున్న ప్రతి సందర్భాలూ..తానెంతగానో ఆనందించినవే.

**...శ్రీహర్ష రాకతో సర్వత్రా..హర్షమే**
**...స్థానికుల శ్రేయస్సే లక్ష్యం,వారి సంక్షేమమే ధ్యేయం...**
**...నచ్చింది చేయడమే తన బలం, చేసేది ముందస్తుగా చెప్పడమే తన బలహీనత...**





బెస్ట్ ఫ్రెండ్స్ : సి.హెచ్.శ్రీనివాస్,మధుసూదన్, హరినాథ్ గౌడ్ లు. అయితే తాను అందరితోనూ కలుపుగోలుతనంగా ఉంటున్న నేపథ్యంలో తనకు అందరూ హితులే,సన్నిహితులే.

రాణించిన..వ్యాపారవేత్త : తాను సేవా రంగాన కొనసాగుతూనే, బతుకు బండిని లాగేందుకు సాఫ్ట్ వేర్ కంపెనీని నిర్వహిస్తూనే, బిల్డర్ గనూ కొనసాగుతున్నారు. రాక్ హిల్ రెసిడెన్సీ పేరుతో ఓ వెంచర్ వేశారు.

సేవాతత్పరుడే : తాను నిస్సందేహంగా ఓ సేవాతత్పరుడే. తన జీవిత విధానం చూస్తే ఎవ్వరైనా ఆశ్చర్యపోవాల్సిందే. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో అది ఏ క్రీడైనా సరే టి.షర్ట్ లు, కిట్లు,బ్యాట్లు అందేస్తుంటారు. అంతే కాకుండా ప్రతి ఏటా తన జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుంటారాయన. అంతే కాదు. రంజాన్ తోఫాలు, దసరా కిట్లు, కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులకు తగిన ఉపకరణాలు...ఇలా ఎన్నో ఇచ్చిన ఉదాత్తుడాయన.

ప్రగతే...లక్ష్యం : కర్నూలు ప్రగతి సంస్థ స్థాపకుడుతాను. కర్నూలు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ప్రగతి బాట పట్టించాలనే భావన తనది. ఉమ్మడి రాష్ట్రాలు ఉన్నప్పుడు ఉన్న ప్రగతి విడిపోయాక ఏ.పి.కి లేవన్నది ఎవ్వరూ కాదనలేని సత్యం. గతంలోనే రాజధానిని కోల్పోయాం, అలాగే, కర్నూలు నగరానికి వరద గోడ కూడా లేదు. మళ్లీ నంద్యాల జిల్లా వేరయింది. ఆదాయ మార్గాలు మూసుకుపోయాయి. ఇలాంటి సందర్భంలలో కర్నూలు ప్రగతే లక్ష్యంగా అలా ప్రాజెక్టులు కావొచ్చు, ఇలా పరిశ్రమలు కావొచ్చు, ఉపాధి,ఉద్యోగావకాశాలు కావొచ్చు..అన్నింటా...ఉద్యమించడమే ధ్యేయంగా ముందుకు సాగుతోన్న ఉద్యమకారుడు తాను.

భవిష్యత్..కార్యాచరణ : కర్నూలు జిల్లా సంక్షేమాన్ని కాంక్షిస్తూ 2 వేల మంది ఉద్యమకారులతో అతి త్వరలో గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు ఉద్యమించబోతోన్న లక్ష్యసాధకుడాయన.

స్వచ్ఛ రాజకీయవాది : ప్రస్తుత రాజకీయాలన్నీ పూర్తిగా ధనమయమైపోయాయని, అంటే స్వార్థరాజకీయాలే నేటి ఆధునిక యుగాన కొనసాగుతున్నాయని, మీ

7లో







Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310